




VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

# విశాలాంధ్ర

702595

సంపుటి 17, సంచిక 46] విజయవాడ 27—5—1967 శనివారం [ 6 పేజీలు 12 పై.

కండ్లకు రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింపచేయును
దర్బార్ కాటుక
(రిజిస్టర్డ్)
ఉత్పత్తిదారులు: రాంబీర్ & కో., బొంబాయి - 4
దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు


# ఆర్. టి. సి. సమ్మెలో సూపర్వాయిజరీ సిబ్బంది చేరిక

## రాష్ట్ర మంతటా మూడవ రోజు జయప్రదంగా సమ్మె కొనసాగింపు

### ఆర్. టి. సి. బస్సుల మంద గమనం

పోలీసుల సారథ్యంలో

విజయవాడ, మే 26

సర్వసాధారణంగా హోరు పెట్టుకుంటూ ప్రక్కన పోయే వారి చెవులు చిల్లులుబడే విధంగా రోడ్డును వదర్లిచేస్తూ ఉరకలు పరుగులుతీసే ఆర్.టి.సి బసు ఇ పోలీసుల సారథ్య లో వెళ్ళటం చూస్తే అసలు యివి బస్సులా? లేక పురేళియానా అనిపిస్తుంది.

ప్రబంధ కావ్యాల్లో వర్ణించిన హంస గమనాన్ని, మందగమనాన్ని బస్సుల నడక స్ఫురింప చేస్తున్నది.

పన నిబంధనలో, ఏ రోజో కాలుకు తగిలి ప్రమాదం నాయికలు పడిపోవటం, ఒక్కోసారి మూర్ఛపోవటం కద్దు.

పోలీసుల సారథ్యంలో ఈ బస్సులు మాత్రం తుమ్మకుండా ఏదో ఒకదానిమీదకు ఎక్కేస్తున్నాయి. రోడ్డు ప్రక్కనవున్న గొడ్డిని, రోడ్డున పోతున్న జట్కాబండ్లను, పసుపుల్ని ఒకదాని ననుసరించి ఎదురువచ్చిన ప్రతివానిని ఈ బస్సు వదలంటలేదు.

మూర్ఛపోయిన ప్రబంధ నాయికల్ని చెలికత్తెలు నీళ్ళు తీర్చినట్లే కండెక్టర్ లేక బ్రేక్ వేస్తే ఇంజన్ ఆగిపోయి, తిరిగి స్టార్టుగాని బస్సులను నడిపినకొద్దానికి పోలీసులు ఎదురుతున్న ఆపద్బాంధవుడు తీరాలిగాని వర్ణింపవలసిన పనిగాదు.

### గుంటూరులో 200 ఇళ్ళు దగ్ధం

గుంటూరువారితోటలో

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

గుంటూరు, మే 26

గుంటూరు పట్టణంలోని గుంటూరువారి తోటలో నేటి ఉదయం 9-15 గంటల ప్రాంతంలో పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. సుమారు 200 గృహాలు పరిపూర్ణ కాలిపోయాయి. ఇందులో 10 పెంకుటిళ్ళు సరిక్కడ అపితీలయినవి పున్నాయి.

సుమారు 800 మందుల పరిస్థితి నిరాశ్రయులు అయ్యారు.

గుంటూరులో అగ్నిప్రమాదాలు సంభవించటం యిది నాలుగవ రోజు.

అగ్నిమాపక దళాలు ఎంతగా పాటుపడుతున్నా లేనిది. నిష్ప్రయోజనంగా పుట్టుకొస్తున్న ప్రజలు ధ్వంసమైపోతున్నారు.

ఏ క్షణంలో ఏ ప్రక్కన అగ్నిప్రమాదం సంభవిస్తుందోనని పట్టణంలో ప్రజలు భయాందోళనలో పడుతున్నారు.

### దురాగతహోరంలో అగ్నిప్రమాదం

16 పటుంబాల నిరాశ్రయం

విజయవాడ, మే 26

విజయవాడలోని దుర్గాఆగ్రహారంలో నేటి మధ్యాహ్నం 12.30 గంటలకు సంభవించిన అగ్నిప్రమాదం పరిణామంగా 6 పాకలు పరిపూర్ణంగా కాలిపోయాయి. ఈ పాకలలో నివసిస్తున్న 16 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. సుమారు 20 వేలరూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు.

### చుట్టుగుంట సమీపాన వెలిగండ్ల పథకం

నేటి మధ్యాహ్నం 2½ గంటలకు పిలూరు రోడ్డులోని చుట్టుగుంట సమీపాన సంభవించిన అగ్నిప్రమాదం పరిణామంగా ఇంట్లో వున్న సామాన్యాలు. ఒకటారా పోయినవి. కిరోసిన్ డిపోలో మాత్రం పరిపూర్ణంగా నీరు అయ్యాయి ఇక పోతేనూ ఈ సందర్భంలో ఆలస్యం అయింది.

### విజయవాడలో ఉద్యోగిత

విజయవాడ, 6

ఈ రోజు విజయవాడలో సుమారు 120 డిగ్రీల వేడిమి వుంది

### 30వ తేదీన రాష్ట్రమంతటా సంఘీభావ ప్రదర్శనలు

హైదరాబాద్‌లో జరిగిన వివిధ కార్మిక, ఉద్యోగుల సంఘాల పిలుపు

హైదరాబాద్, మే 26

తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం సమ్మెచేస్తున్న 16 వేలమంది ఆర్. టి సి పనివారిపట్ల రాష్ట్ర వ్యాపితంగా సంఘీభావ ఉద్యమాన్ని నిర్మించాలని నిన్న రాత్రి యిక్కడ సమావేశమైన వివిధ కార్మిక, మధ్య తరగతి, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు నిర్ణయించారు. అని ఏ పి టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి యీ రోజు ఉదయం పత్రికల వారికి తెలిపారు

ఏ.పి.టి యు.సి. కార్యాలయంలో జరిగిన యీ సమావేశానికి, ఏ.సి.టి.యు సి., హింద్ మజ్దూర్‌సభ, హింద్ మజ్దూర్ సంచాయత్, యస్.జి.ఓ. ఉపాధ్యాయ, బ్యాంకు, భీమా తంతితపాలా, రైల్వే పనివారి సంఘాల ప్రతినిధులు హాజరైనారు. ఈ సంఘాల వారంతా ఉమ్మడిగానూ, విడివిడిగానూ తమ సంఘాల ద్వారానూ, సంఘటిత కార్మికవర్గానికి, మధ్యతరగతి ఉద్యోగులకూ ఆర్.టి.సి. పనివారి ఆందోళనపట్ల సంఘీభావం ప్రకటించవలసిందిగా విజ్ఞప్తి చేసేందుకు నిర్ణయించారని శ్రీ సత్యనారాయణరెడ్డి వెల్లడించారు.

#### 30 వ తేదీన జిల్లాలు సమ్మె

రాష్ట్రమంతటా మే 30 వ తేదీన సంఘీభావ ప్రదర్శనలు జరపాలని యీ సమావేశం నిర్ణయించింది. అదేరోజున ఒక్కరోజు పాటు లాంఛనసమ్మె జరపాలని ఎ. పి. టి యు సి. తన అనుబంధ సంఘాలన్నింటికీ పిలుపు యిచ్చింది అని రెడ్డి చెప్పారు.

సభలు, సమావేశాలు పైన కార్మికసంఘాల ప్రదర్శనలపైన ప్రభుత్వం అంతిమ పద్ధతిని కార్యక్రమం సహించి చూడకోరు. అని ఆయనచెప్పారు. అవసరమైతే అలాంటి ఉద్యోగులను దిక్కరించడానికికూడా వెనుదీయదు అన్నారు ఈ నిర్ణయాన్ని పిలుపును బి. యస్. టి. యు. సి. నాయకులు కూడా అమోదించారు అని ఆయన వివరించారు.

చైతన్యవంతులయిన కార్మికులూ, సర్వ ప్రజలూ కూడా పనివారి న్యాయమైన కోర్కెలను నిరాకరించి బలప్రయోగానికి ఉంకించే ప్రభుత్వ విధానాల్ని తీవ్రంగా నిరసిస్తున్నారు.

#### అంతులేని దమనకాండ

శాంతియుతంగా జరుగుతున్న సమ్మెపై ప్రభుత్వం ప్రయోగిస్తున్న నిర్బంధాలనూ, బస్సుసర్వీసులను తిరిగి నడుపటాలు వ్యక్తులను అప్పగిస్తామనే ప్రభుత్వ దిగాలోను బెదిరింపులను ప్రజలు నిరసిస్తున్నారు అని ఆయన అన్నారు.

#### ఆర్. టి.సి సమ్మె పట్ల సర్వత్రా సంఘీభావం

హైదరాబాద్, మే 26

న్యాయమైన కోర్కెల సాధనకు సమ్మె పోరాటాన్ని సాగిస్తున్న ఆర్. టి. సి కార్మికులను అభినందిస్తూ వారికి తాము పూర్తి సహాయ సహకారాల నందజేయ గలమని తెలియజేస్తూ వివిధ గ్రామిక సంఘాల నాయకులు ప్రకటనలు చేస్తున్నారు.

ప్రభుత్వం పోలీసులను రంగంలోకి దించి హింసాపర్వాలకు పాల్పడటాన్ని వారు తమ ప్రకటనల్లో నిశితంగా ఖండిస్తున్నారు.

#### వ్యవసాయ కార్మిక సంఘ నాయకుని ప్రకటన

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎల్లయ్యదారెడ్డి ఇక్కడ ఒక పత్రికా ప్రకటన విడుదలచేస్తూ సమ్మె జయప్రదంగా నిర్వహిస్తున్న కార్మికులను అభినందించారు. కార్మికులు శాంతియుతంగా సమ్మెను చేస్తుండగా ప్రభుత్వం కవ్వింపు చర్యలకు, కౌర్జన్య చర్యలకు దిగటం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నదని అన్నారు. సమ్మె ప్రశాంతంగా నాగుతున్నప్పటికి ప్రభుత్వం యూనియన్ నాయకులతోనూ చందలాది కార్మికులను ఎందుకు అరెస్టు చేయవలసి వచ్చిందో అర్థం కావటంలేదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. అరెస్టులను నిశితంగా ఖండిస్తూ, అరెస్టయిన కార్మికులను వెంటనే విడుదల చేయాలని ఆయన తన ప్రకటనలో కోరారు. కార్మికోద్యమాన్ని ప్రభుత్వం కౌర్జన్య చర్యలద్వారా అణచలేనని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేషన్ ఇన్పుటికైనా వెంటనే వివాదాన్ని పరిష్కరించేందుకు కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శాసనమండలి సభ్యులు శ్రీ పి. పి. రామారావారి నేడు ఒక ప్రకటనచేస్తూ ఉద్యోగులు చేసిన పనులు పుచ్చుకునే వారంతా ఆర్. టి. సి. కార్మిక పోరాటాన్ని బలపరుస్తున్నారని అన్నారు ప్రభుత్వం కౌర్జన్యచర్యలకు దిగి వివక్షిణారహితంగా అరెస్టులను, లాఠీచార్జీలను ఒడిగట్టటాన్ని ఆయన ఖండించారు.

రాష్ట్రముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని సంయుక్త కార్యాచరణ కమిటీతో సామరస్యపూర్వకమైన ఒప్పందానికి రావాలని శ్రీ రామారావారి తన ప్రకటనలో కోరారు.

ప్రదేశ్ హింద్‌మజ్దూర్‌సభ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. గిరి ఒక పత్రికా ప్రకటన చేస్తూ కోర్కెల సాధనకై ఆర్. టి. సి. కార్మికులు సమ్మె పోరాటంలో అపూర్వమైన ఐక్యతను ప్రదర్శించినందుకు ఆయన అభినందనలుచెప్పారు. ఆర్.టి.సి.కార్మికసమ్మెకు తమ సంఘం పూర్తి సహాయ సహకారాల నందజేయగలదని అన్నారు. ఆర్. టి. సి. లో మొట్టమొదటివారిగా ఐ. ఎన్. టి. యు. సి. సభ్యత ప్రదర్శించి, ఐక్య కార్యాచరణలో పాల్గొనేందుకు నిర్ణయం నైనోన్నదని ఆయన తెల్పారు.

కొన్ని చోటుకు ప్రైవేటు బస్సుయజమానుల కిరాయిలందూ కొంతమంది చేస్తున్న ప్రతిపాదనలను ఆయన నిశితంగా నిరసిస్తూ ఈ రకమైన ప్రతిపాదనలు పూర్తిగా రాజకీయ పరమైనవని అన్నారు. రాష్ట్ర కార్మిక వర్గం, ఆర్. టి. సి. కార్మికులతో సమైక్యంగా దృఢచిత్తంతో నిలబడాలని వ్యతిరేకంగా పోరాడగలదని అన్నారు.

ఆర్. టి. సి. సమ్మె పోరాటాన్ని బలపరుస్తూ సమ్మెలో పాల్గొనేందుకు సంసిద్ధం కావాలిందిగా ఆయన హెచ్. ఎం. ఎస్. కు అనులంధించబడిన కార్మికులందరికీ విజ్ఞప్తి చేశారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ధర్మభిక్షం, హైదరాబాద్ హోటల్ కాంగ్రెస్ యూనియన్ నాయకుడు కార్యదర్శి శ్రీపుష్కర్ నంద్, ఫిల్మ్ స్టూడియో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ సి. నాగేశ్వరరావులు విడివిడిగా ప్రకటనలుచేస్తూ ఆర్. టి. సి. సమ్మెపట్ల తమ సంఘీభావాన్ని ప్రదర్శిస్తూ, పోలీసు దౌర్జన్య చర్యలను నిశితంగా నిరసించారు.



ఇటీవల ఢిల్లీలో జరిగిన వివిధరాష్ట్రాల కమ్యూనిస్టు మంత్రుల సమావేశం

(ఎడమనుండి) శ్రీ సత్యపాల్‌డాంగ్ (పంజాబ్), శ్రీ విశ్వనాథ ముఖర్జీ (బెంగాల్), శ్రీ రుస్తుం సాటిన్ (ఉత్తర ప్రదేశ్), ఇంద్రదీప్ సిన్హా (బీహార్), గోవిందన్‌నాయర్ (కేరళ), నంద్రదేశ్వరసింగ్, తేజ్‌నారాయణయాదవ్ (బీహార్), జార్జిదేరాయ్ (ఉ.ప్ర.)

### పంజాబ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

చండీగఢ్, మే 26

పంజాబ్ ఐక్యసంఘటన ప్రభుత్వంపై కాంగ్రెసు ప్రతిపక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం 58-46 ఓట్లతో వీగిపోయింది.

వోటింగ్ పద్ధతులను స్పీకర్ శ్రీ జోగిందర్‌సింగ్ ప్రకటించగానే బర్నాలాపక్షపు సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు

పంజాబ్ అకాలీ పక్షానికి చెందిన శ్రీ హరచరన్‌సింగ్ హాయిహారా, శ్రీ హజారా సింగ్‌గిల్ ఇద్దరూ కాంగ్రెస్ పక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు.

#### తీర్మానానికి అనుకూలంగా పాటియాలా మహారాజు

ప్రతిపక్షమైన కాంగ్రెస్‌పార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా పాటియాలా మహారాజు మాదవీంద్రసింగ్ (ఇండి) కూడా ఓటు చేశారు.

కాశ్మీరు ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకులు శ్రీ మీర్జా అఫ్జల్‌బేగ్‌ను వైద్యచికిత్సకోసం ఢిల్లీకి తీసుకొచ్చినట్లు తెలుస్తున్నది.

### గోడను మూడు ముక్కలు చేసిన ఆర్. టి. సి బస్సు

భీమవరం, మే 25

పోలీసు డ్రైవరు సహాయంతో నేడక్కడ బస్సు డిపో నుండి బయటకు తీయబడిన ఆర్. టి. సి. బస్సు లలోనూ ఆఫీసు గోడను ఢీకొని ఆ గోడను మూడుముక్కలు చేసింది. ప్రక్కనేవున్న బాలుడు శ్రీ వడ్డే పుల్లారావుకు బలమైన గాయాలు తగిలాయి. బాలుడు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు.

### ఐక్య అరబ్ రిపబ్లిక్ పక్షమే భారత దేశం

రాజ్యసభలో శ్రీ చాగ్లా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 26

అరబ్ దేశాల్లో భారత దేశానికి, ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు మధ్య మతవిరోధం లేదని, ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇజ్రాయెల్ తగాదాలని పరిష్కరించేందుకు తీసుకున్నా భారతదేశం ఐక్యఅరబ్ రిపబ్లిక్ పక్షమే నిలబడవలసి వుందని విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ ఎం సి చాగ్లా నేడు రాజ్యసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ చాగ్లా నిన్న తాను చేసిన ప్రకటనపై వచ్చిన అనేక ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఇజ్రాయెల్ ప్రధాని, విదేశాంగ మంత్రి రెచ్చగొట్టేలా ప్రకటనలు చేశారని, ఇజ్రాయెల్ సిరియాపై దాడి చేసి డమాస్కస్‌ను వైతం వశపర్చుకోగలదంటూ తీవ్రమైన ప్రకటనలు చేసేస్థితికి పోయారని ఈ పరిస్థితిదృష్ట్యా, ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇజ్రాయెల్ వివాద మంచి చెడ్డలను దృష్టిలో పెట్టుకొని భారతదేశం ఐక్య అరబ్‌రిపబ్లిక్‌నే బలపరుస్తుందన్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ భారతదేశం పట్ల అవలంబిస్తున్న వైఖరిని మరోక్కసారి లోకానికి విదితమవుతుందని, అలాగే అంతర్జాతీయ సమస్యలలో పెకింగ్ వైపు భారతదేశ వైఖరినే ప్రదర్శిస్తున్నదని ఆయన తెల్పారు.

భారతదేశం అంతర్జాతీయ ఐక్య అరబ్ రిపబ్లిక్‌ను ఎందుకు బలపరచాలి అని కాంగ్రెస్ సభ్యులు శ్రీ సి. డి. పాండే, మరి కొంత మంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన పై విధంగా చెప్పారు.

### స్వతంత్ర పార్టీకి సి. ఐ. ఎ. నిధులు

మాస్కో, మే 25

స్వతంత్రపార్టీ భారతదేశంలో శీఘ్ర అభివృద్ధి నిరోధక పార్టీ అని నిన్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా వ్యాఖ్యానించింది.

స్వతంత్రపార్టీ, ఆ పార్టీ నాయకులు శ్రీ యం. ఆర్. మసానీలకు అమెరికాగూఢచారి శాఖతో గల సంబంధాలను బహిర్గత పరచింది.

భారతదేశ 4 వ సార్వత్రిక ఎన్నికలలో స్వతంత్రపార్టీకి అమెరికా గూఢచారి శాఖ నిధులు అందిన వార్తలను వ్యాఖ్యాత పత్రావిందుపు, పశ్చిమ దేశాల, బడా వ్యాపారుల ఆధిపత్యం క్రింద పెట్టుబడిదారి సమాజాన్ని నిర్మించాలనే సిద్ధాంతం స్వతంత్ర పార్టీది, కాని పక్కలో మసానీకాని, ఇతర సంస్థ కానీ, సి. ఐ. ఎ. నిధులు అందేవి కావని స్పష్టీకరించారు. బడా వ్యాపారులకు సేవచేసే రాజకీయ వేదిక స్వతంత్రపార్టీ అని ప్రావ్దా వ్రాసింది.

మద్రాసు, మే 26

మద్రాసులో ఉష్ణోగ్రత నేడు 107.5 ఫారెన్‌హీట్ డిగ్రీలకు పెరిగింది. ఈ సంవత్సరంలో ఇంత అధికోష్ణోగ్రతనంభవించడం ఇదే మొదటిసారి.

### విజయవాడలో పోలీసుల దారుణ హింసాకాండ

హైదరాబాద్, మే 26

రాష్ట్రమంతటా నేడు మూడవరోజు కూడా ఆర్. టి సి పనివారి సమ్మె జయప్రదంగా కొనసాగుతూవుంది సూపర్వయిజరీ సిబ్బంది కూడా యీ రోజునుంచి సమ్మెలో చేరింది అని సమ్మెకు నాయకత్వం వహిస్తున్న ఐక్యకార్యాచరణ సమితి యీ రోజు ఒక ప్రకటన విడుదల చేసింది

విజయవాడలో పోలీస్ దమనకాండ ఈరోజు మరీ మితిమీరి సాగింది. తుపాకీ మిడతులలో సత్యాగ్రహులను కొట్టారు, బూటుకాళ్ళతో తన్నారు

పోలీసు అత్యాచారాలు విపరీతంగావున్నా కార్మికులు చాలా పట్టుదలతో సమ్మెను కొనసాగిస్తున్నారు అని యీ ప్రకటనలో చెప్పారు.

#### కార్మిక మంత్రి వక్రభాష్యం

సమ్మెదారులతో రాజీకి ముందుకుపోకుండా మొండితనం ప్రదర్శిస్తున్నారని రాష్ట్ర కార్మిక మంత్రి చేసిన ప్రకటనను కార్యాచరణ సమితి ఖండించింది. సమ్మె ప్రారంభానికి ముందే లేబర్ కమిషనర్ చేసిన రాజీప్రతిపాదనను కార్పొరేషన్ తిరస్కరించిన యదార్థాన్ని యీ ప్రకటన గుర్తుచేసింది.

అరెస్టయిన కార్యకర్తలనూ, నాయకులనూ వెంటనే విడుదల చేయాలని యీ ప్రకటన డిమాండు చేసింది.

తాత్కాలిక కండక్టర్లనూ, డ్రయివర్లనూ భర్తీ చేసే పద్ధతి చాలా తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది అని యీ ప్రకటన హెచ్చరించింది.

పత్రికాధిపతులు, ప్రభుత్వము, కార్పొరేషనూ చూపే ప్రలోభాలకు లోనుగాకుండా, ఆర్. టి. సి పనివారి సమ్మెను సమర్థవంతంగా కార్యాచరణ సమితి నిర్వహిస్తే చేసింది.

విజయవాడలోనేటిమధ్యాహ్నం 5 కేంద్రాలలో పోలీసులు నడుపుతున్న బస్సుల యెదుట ఎరని ఎండలో శాంతియుత సత్యాగ్రహం చేసిన 25 మంది కార్మికులపై పోలీసులు దారుణ హింసాకాండను సాగించి అరెస్టు చేశారు గణపతి రావును తుపాకి కుడతుతో తలపై బాదడంవలన ఆయన పరిస్థితి ప్రమాదకరంగా తయారయింది.

పలుమార్లు మూర్ఛపోతున్న ఎరని ఎండలో తాను రోడ్డుపై పోలీసు డ్రైవర్లు నడుపుతున్న ఆర్. టి. సి. బస్సులు కదలడానికి వీలులేదని అడ్డుపడుతూ ఆర్. టి. సి. కార్మికులు సందర్శకులతో ఆర్. టి. సి. కార్మికుల పోరాటం గురించి తెలియజేస్తూ వారి పోరాటానికి మద్దతు పలికారు. శరీరాలు మాడిపోతున్నా పోలీసులు దారుణంగా లాఠీచార్జీ జరుపుతున్నా కార్మికులు లెక్కచేయకుండా తమ పోరాట పటిమను ప్రదర్శించారు.

ప్రతి కేంద్రంలో సత్యాగ్రహం జరిపిన కార్మికులను పోలీసులు వ్యానులలో పట్టి అరెస్టుచేశారు.

#### లీలామహాలు కేంద్రంవద్ద

పటమటిపట్నం పెట్రోలుబంకు ప్రక్కనుండి బయలుదేరి లీలామహాలు కేంద్రం వద్దకు రాగానే 6 గురు సత్యాగ్రహులు బస్సుకు అడ్డంగా పోయి మలమల మాడుతున్న ఎండలో నేలపై పండుకున్నారు. అలా 5 నిముషాల నేపు సత్యాగ్రహం చేసే సరికి పోలీసులు వ్యానులో వచ్చి లాఠీచార్జీ చేయకుండా వ్యానులో ఎక్కించుకుని వెళ్ళారు.

#### వ్యానులలో లాఠీచార్జి

అదే బస్సు శ్రీ రామమోహన గ్రంథాలయంవద్దకు చేరుకొనేసరికి మరొక సత్యాగ్రహదళం బస్సును ఆటకాయించింది. బస్సు వెనకాడితివస్తున్న పోలీసుల వ్యానులోని

(మిగతా 6 వ పేజీలో)

### వామపక్ష ప్రభుత్వాలపై మార్క్సిస్టుపార్టీ అసంతృప్తి

శ్రీ సుందరయ్య ప్రకటన

డార్జిలింగ్, మే 26

పశ్చిమ బెంగాల్ కేరళ ప్రభుత్వాలు యింతవరకు చేసినవని తమస్థాయి పోలీస్ బ్యూరోకు యేమాత్రంగానూ సంతోషకరంగాలేదు. అని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నిన్న యిక్కడ జరిగిన ఒక పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

"ఆహార ధాన్యాల సేకరణ, తక్కిన విషయాల్లో మా మంత్రులు యిప్పటికంటే ఎక్కువ గట్టితనంతో వ్యవహరించవలసింది" అని ఆయన అన్నారు.

"మోపాపాలు, బైతాయింపులు, జనరల్ సమ్మెలు కొనసాగి తీరాల్సిందే. ఎందుకంటే అవి పాలన నిర్వహించిన విధానం, మార్క్సిస్టు పార్టీకి చెందిన మంత్రులెవరికైనా అవి యిష్టం లేకపోతే, వారు వెళ్ళిపోవచ్చు. మేము ప్రజల దగ్గరకువెళ్ళి పరిస్థితి యేమిటో చెప్పుతాం" అని ఆయన అన్నారు.

పెద్దాపురం తాలూకా యస్. జి. టి. ఎ సంఘానికి శ్రీ టి. శ్రీరామమూర్తి అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నికయింది.

### రేషన్ పెంచమంటే ప్రజల్ని కాల్చిచంపే కాంగ్రెస్ ప్రభుత్వం

### జబల్‌పూర్‌లో పోలీసు కాల్పులు

ముగ్గురి మృతి: పట్టణంలో కర్ఫ్యూ

జబల్‌పూర్, మే 26

జబల్‌పూరులో నేడు పోలీసులు ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు మరణించినట్లు అనధికార వార్తలు తెల్పుతున్నాయి

ఇద్దరు మాత్రమే మరణించారని, మరొకరు అస్పష్టతే మరణించారని, పోలీసు అధికారులు ప్రకటించారు.

ప్రజలు పోలీసులు మధ్య జరిగిన ఘర్షణల్లో ఇద్దరు సబ్‌జడ్జ్ స్పెక్టర్లు సహా పోలీసులు గాయపడ్డారని అధికారులు చెప్తున్నారు.

కాల్పులలో గాయపడిన 8 మంది విద్యార్థులే చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆహార విధానానికి వ్యతిరేకమైన జబల్‌పూర్ బంద్‌కు పిలుపు యివ్వడంతో, ప్రభుత్వం పట్టణంలో కర్ఫ్యూ విధించింది.

నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించిన 13 గురు ప్రతిపక్ష నాయకుల్ని పోలీసులు అరెస్టుచేయటంతో, పోలీసులకు ప్రజలకుమధ్య ఘర్షణలు ప్రారంభమయినాయి. పోలీసులు కాల్పులు జరిపారు.

సుమారుగా నేల 13 15 కిలోల గోధుమ, 3 కిలోల బియ్యం, 2 కిలోల పంచదార, యిచ్చాలని ప్రతిపక్ష పార్టీల ఐక్యకార్యాచరణ కమిటీ ప్రభుత్వాన్ని కోరుతోంది.

గత రాత్రి పట్టణంలో జిల్లా మేజిస్ట్రేట్ 144 సెక్షన్ విధించారు.

### ఆదివారం సంచికలో

— భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నిర్ణయాలు
— శ్రీ భూపేష్‌గుప్త
— "ఆ ఆనందం నాదే" ధారావాహిక నవల
— శ్రీ సహీదార రామమోహన్‌రావు
— రాజకీయ పురాణం - శ్రీ మునిపల్లె రామారావు
— నరులు - వానరులూ! అమెరికాలో విచిత్ర వివాదం
— విషాదాంతంకాక తప్పని చైనా సాంస్కృతిక విప్లవం
— సోవియట్ హెచ్చరిక
— సినిమా, గ్రంథ సమీక్ష, గేయాలు వగైరా

విశాలాంధ్ర

# అశనిపాతం

**152 కోట్ల మేరకు ఆదనపు రాబడివచ్చే విధంగా ఎక్సయిజ్ డ్యూటీలను పెంచుతూ శ్రీ మురార్జీదేశాయి 1967-68 సంవత్సరపు బడ్జెటును ప్రతిపాదించాడు దాదాపు ఈ పన్నుల భారం అంతా పేద, మధ్యతరగతి ప్రజానీకమే భరించ వలసి ఉంటుంది**

కాఫీ, టీ, సిగరెట్లు, పెట్రోల్, పాదరక్షలు కొన్నిరకాల నూలు మొదలైన వస్తువులమీద విపరీతంగా ఎక్సయిజ్ డ్యూటీలు విధించబడ్డాయి ఉత్పత్తిస్థానంలో సరుకులపై విధించే ఈ విధమైన పరోక్ష పన్నుల ద్వారా ధరలు తప్పనిసరిగా పెరిగి తీరుతాయని గత అనుభవం స్పష్టంగా తెలియజేస్తున్నది.

ఈ విషయాన్ని మధ్యపరచటానికి శ్రీ దేశాయ్ ప్రకటించటం, ధరలను ఆదుపులో పెట్టేందుకే తానీ చర్యలు తీసుకుంటున్నట్లు మాట్లాడటం, కేవలం మోసం, ప్రజానీకానికి అపచారం చేయటమేకాక, అవమానాన్ని కూడా అందుకు జోడించటమన్న మాట. దీనినే గాయంపై కారం చల్లడమంటారు

ఈ ఎక్సైజు పన్నుల ఫలితంగా కిలో కాఫీ పౌడర్ ధర 36 పైసలు, తేయాకు ధర 12 నుండి 24 పైసలు, సిగరెట్ల ధరలు 3 నుండి 37 పైసలవరకూ, వంటకోసంవాడే గ్యాస్ సిలెండర్ల ధర 1-42 పైసలు పెరుగుతాయి పెట్రోలు ధర పెరగటంతో బస్సు ఛార్జీలు పెరగటమూ అనివార్యం పాదరక్షల ధరలు, కొన్ని రకాల నూలు ధరలుకూడా పెరగటంతో, ఇప్పటికే భారంగా తయారైన పేద మధ్య తరగతి ప్రజల నిత్య జీవితం మరింతదుర్భరంగా తయారవుతుంది.

ఎక్సయిజ్ డ్యూటీల విధింపు ఫలితంగా సరుకుల ధరలు పెరగవని ప్రభుత్వం ఎందుకు భావిస్తున్నది అని విలేకరులు పదే పదే గుచ్చిగుచ్చి ప్రశ్నించినా, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ యస్ జగన్నాథన్ ఎటిసమాధానం చెప్పలేదు తానలా ఊహిస్తున్నానని, ఒకవేళ ధరలు పెరిగితే ఏమి చెయ్యాలో ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆ విషయాన్ని ముందుగా చెప్పదలచుకోలేదని, బుకాయింపులతో తప్పుకున్నాడు

కరువు నివారణ చర్యలకు తోడ్పాటు, ధరల పెరుగుదలను అరికట్టడం, పారిశ్రామికోత్పత్తి పెరగటానికి దోహదం చేయడం, ఎగుమతుల పెరుగుదలకు ప్రోత్సాహం, స్వయంపోషక ఆర్థిక వ్యవస్థకై చర్యలు తీసుకోవటం అనే అయిదు లక్ష్యాలతో తానీ బడ్జెట్‌ను రూపొందించినట్లు శ్రీ దేశాయి చెప్పుకొన్నాడు.

ఈ బడ్జెట్ ప్రతిపాదనలపల్లపై ఐదింటిలో ఏ ఒక్క లక్ష్యమూ నెరవేరదు అన్ని రంగాలలోనూ మరింత తీవ్ర సంక్షోభాన్ని మాత్రమే ఎదుర్కోవలసివస్తుంది.

రాష్ట్రాలకు కేంద్రం చేసే సహాయం మొత్తం 98 కోట్లకు పెంచారు ఇందులో కరువుప్రాంతాలకుగాను 38 కోట్లు కేటాయించారు.

మూడింట రెండువంతుల ప్రాంతం కరువుకు గురైన రాష్ట్రం బీహార్ పశ్చిమ బెంగాల్ లో సైతం. అక్కడ దుర్భర కరువు పరిస్థితులేర్పడ్డాయి. కేరళలో ఆహార పరిస్థితి ఆరోజుకారోజు తీవ్రమౌతున్నది. మద్రాసు ప్రభుత్వం బియ్యం ధరను తగ్గించిన కారణంగా. కేంద్రం నుండి ఆదనపు సహాయం కావాలని కోరుతున్నది. అలాగే ఇతర రాష్ట్రాలలో ఆహార పరిస్థితి క్లిష్టరూపం ధరిస్తున్నది

కేవలం 38 కోట్ల రూపాయలతో. వివిధ రాష్ట్రాలలోని కరువు కొరత ప్రాంతాలన్నిటికీ సహాయం అందించగలదని ప్రభుత్వం ప్రకటించటం హాస్యాస్పదం

ధరల పెరుగుదలను అరికటటానికికాక, పెరుగుదలను మరింత తీవ్రం చేయటానికే ఈ బడ్జెట్ దోహదం చేస్తుందని. 152 కోట్ల పరోక్ష పన్నుల భారమే స్పష్టం చేస్తున్నది.

పారిశ్రామికోత్పత్తిని పెంచటానికి ప్రోత్సాహమనే పేరుతో గుత్తపెటుబడిదారులకు శ్రీదేశాయి అనేక సౌకర్యాలు కల్పించాడు

కొత్తగా ప్రారంభమైన పరిశ్రమలు ఎనిమిదేండ్ల వరకు పన్ను చెల్లించ నక్కరలేదు

స్వార్జితం కాని ఆదాయంపై సర్చార్జీ విధించే సందర్భంలో మినహాయింపు పరిమితి 30 వేల రూపాయలకు పెంచబడ్డది

ఆర్థికంగా లాభదాయకంకానిదనే పేరుతో పరిశ్రమలను ఒకదానితో ఒకటి కలిపి వేసుకోటానికి అనుకూలం లభిస్తున్నది గుత్త పెట్టుబడిదారులు, కృత్రిమ సంక్షోభాన్ని కల్పించి, తమకు గిట్టుబాటు కావటంలేదనే పేరుతో పెక్కు పరిశ్రమలను, ముఖ్యంగా జౌళి మిల్లులను యిటీవల మూసి వేస్తున్న విషయం విదితమే ఇలాంటి వర్గాలన్నీ ఇప్పుడు ప్రభుత్వం కలిగించిన సౌకర్యాన్ని తమ లాభాల పెంపుదలకు పూర్తిగా వినియోగించుకుంటూ రనటంలో సందేహం లేదు

కనుక ఈ సౌకర్యాలేవీ శ్రీ దేశాయి ప్రకటించినట్లు పారిశ్రామికోత్పత్తి పెరుగుదలకు తోడ్పడవు పెట్టుబడిదారుల లాభాలు, పెరిగేందుకు మాత్రమే తోడ్పడతాయి

రూపాయి విలువను తగ్గించినప్పుడు ఎగుమతులు ఇక వాటంతటవే పెరిగిపోతాయని, ఎగుమతుల ప్రోత్సాహానికిఅదనపుసౌకర్యాలేవీ ఇవ్వనక్కరలేదని ప్రభుత్వం ప్రకటించింది.

రూపాయి విలువను తగ్గించి దాదాపు సంవత్సరం కావస్తున్నది. ఆశించినట్లు ఎగుమతులు పెరగలేదు ప్రభుత్వం తిరిగి ముడి మాంగనీస్ నాణ్యమైన ముడి ఇనుము, జనపనార సరుకులపై టన్నుకు 150 నుండి రు 300 ల వరకూ ఎగుమతి సుంకాలను తగ్గించింది.

ఆలాంటప్పుడు రూపాయి విలువ తగ్గింపు నిర్ణయం విఫలమైందని అంగీకరించ వచ్చుకదా? కాని ప్రభుత్వం అలా చేయలేదు బడ్జెట్ ప్రతిపాదనలకు ముందు రోజున సమర్పించిన ఆర్థిక సమీక్షలో శ్రీ దేశాయ్ రూపాయి విలువ తగ్గింపు ఫలితాలు మొదట్లో అంతగా కన్పడక పోయినా, పోను పోను ఇక కనబడతాయంటూ. ప్రజలను మోసపుచ్చజూస్తున్నాడు

స్వయంపోషక ఆర్థిక వ్యవస్థకు ఈ బడ్జెటు తోడ్పడగలదంటూ. శ్రీ దేశాయ్ ప్రకటించడం మరీ విడ్డూరం.

దిగుమతి లైసెన్సులను ధారాళంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్నది. విదేశీ కంపెనీలతో మిలాఖతైన దేశీయ పెట్టుబడిదారులు. స్వదేశంలో తమకుపయోగపడే సరకు లున్నపటికీ, వాటిని కాదని అవే సరుకులను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సమీక్ష ననుసరించే 1966-67 లో ఉక్కుఉత్పత్తి పెరగలేదు. బొగ్గు ఉత్పత్తి సంక్షోభంలో పడ్డది రైల్వే వాగన్లు తదితర ఇనుప సామగ్రి ఉత్పత్తి పడిపోయింది హిందుస్తాన్ యంత్రకర్మాగారంలోనుప్రభుత్వ రంగంలోని బొగ్గు గనులలోనూ. ఇతరపరిశ్రమలలోనూ. తయారైన సరుకులు విడుదల కాకపారిశ్రామిక మాంద్యం ఏర్పడ్డది

ఈ మాంద్యాన్ని తొలగించాలంటే ప్రభుత్వం మొట్ట మొదట చేయవలసిన పని పారిశ్రామిక ముకి సరుకుల దిగుమతి - పేరుతో అపారంగా మంజూరు చేసిన లైసెన్సులను రద్దు చేయటం దేశీయ సరుకులను, దేశీయ పరిశ్రమలలో విధిగా వాడి తీరాలని ఉత్తర్వు చేయటం

ఇలా చేయకపోగా, దిగుమతి లైసెన్సులు అపారంగా యిచ్చి, సిమెంటు ఉక్కు మొదలైన పరిశ్రమలపై కంట్రోళ్ళు రద్దుచేసి తాజాగా గుత్తపద్మాలకు మరిన్ని అదనపు సౌకర్యాలు కల్పించి ఈ చర్యల ద్వారా స్వయంపోషకత్వం పెరుగుతుందనటం హాస్యాస్పదం ఆర్థిక పరాధీనతను హెచ్చు చేసేందుకు మాత్రమే ఈ చర్యలు తోడ్పడగలవు

ఈ బడ్జెట్ ప్రతిపాదనలు తాము ఆశించినంతగా సౌకర్యాలు కలిగించలేదని గుత్తపద్మాలవారు అందోళన చేయవచ్చుగాక. కాని వాస్తవం ఏమంటే గుత్తపద్మాలకే ఈబడ్జెటు ఎన్నో సౌకర్యాలు కలిగించింది, పేద మధ్యతరగతి ప్రజానీకంపై పిడుగుపాటు కురిపించింది.

కనుకనే గుత్తపద్మాలకు ప్రాతినిధ్యం వహించే ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌వంటి పత్రికలు ఈప్రతిపాదనలను హర్షించాయి మొదటిసారిగా ప్రభుత్వ విధానాలలో వాస్తవికత ప్రతిబింబిస్తున్నదంటూ శ్లాఘించాయి

బడ్జెటుపెలువడకముందు. గుప్త ధనాన్ని బెటకులాగటానికి ప్రభుత్వంఏవోపథకాలు తలపెట్టనున్నట్లు వార్తలు వెల్లువడ్డాయి. సాధారణ భీమావ్యాపారాన్ని జాతీయం చేయటం, బ్యాంకులపై సామాజిక పెత్తనానికి చర్యలు మొదలైనవి తీసుకోవలసిందిగా కాంగ్రెసు కార్యవర్గం ప్రభుత్వానికి సూచన ప్రాయమైన తీర్మానం చేసింది

ఈ బడ్జెటు ప్రతిపాదనల్లో అలాంటి లక్షణాలు మచ్చుకైనా లేవు

గుత్తపద్మాలకు సౌకర్యాలు, పేద మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం - ఇదే ఈ బడ్జెట్ సారాంశం.

ధనిక దరిద్ర వర్గాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు పరింతగా పెంచేయకు తోడ్పడే ఇట్టి చర్యలు తీసుకుంటూ సోషలిను లక్ష్యంతో తానీ బడ్జెటును రూపొందించినట్లు శ్రీ దేశాయ్ చెప్పుకోవటం అన్నిటికంటే ఆశ్చర్యకరం.

ప్రభుత్వ వర్గస్వభావం. గుత్తపద్మాలకు లొంగుబాటు ధోరణి ఈ బడ్జెటు ద్వారా మరొకసారి వెల్లడైంది ప్రభుత్వం ఆశించిన ఏ ఒక లక్ష్యమూ. ఈ బడ్జెట్ వల్ల నెరవేరదు ఆ సంగతి ప్రభుత్వానికి తెలుసు. ప్రజలను మోసం చేయటానికి మాత్రమే సదాశయ ప్రకటనలు చేస్తున్నది

ఇటీవలనే రైలు టికెట్ ఛార్జీలను సరుకురవాణా రేట్లను ప్రభుత్వం పెంచింది ఇప్పుడు కాఫీ, టీ, సిగరెట్లపై పన్నులతోపాటు పెట్రోలు రేట్లు పోస్టల్ ఛార్జీలను కూడా పెంచింది

ప్రజలు ఇక ప్రయాణాలు చేయనక్కరలేదు బంధు మిత్రులకు ఉత్తరాలు వ్రాయనక్కరలేదు కాఫీ, టీలుకూడా మానివేసి ఆర్థికలితో అలమటిస్తూ ఉండవచ్చు

ఈ దుర్భర పరిస్థితులను మూగబాధతో ప్రజలు భరించే తీరుతాయి తీవ్ర ప్రతిఘటనకూడా తప్పదు. ప్రజలు సన్నద్ధులౌతారు.

# నవ సమాజ నిర్మాణానికి విద్యార్థి ఉద్యమావశ్యకత

## ప్రదేశ్ విద్యార్థి రాజకీయ పాఠశాల ప్రారంభోత్సవంలో పలువురి ఉద్ఘాటన

హైదరాబాద్, మే 25

ఆర్థిక, రాజకీయ సిద్ధాంత పోరాటాల ద్వారా దేశము నేడు ఎదుర్కొంటున్న సంక్షోభాలను పారద్రోలి నవ సమాజ నిర్మాణానికి స్వాతంత్ర్యోద్యమం నాటి విద్యార్థులు నిర్వహించిన విప్లవోద్యమాలను, నాటి పైతృత్వాన్ని తిరిగి నడుపవలసిన అవసరము నేటి యువ విద్యార్థులకుమీద ఎత్తైన పుట్టినదని హైదరాబాద్ సిటీ కాలేజ్ యూనియన్ నాయకులు శ్రీ కె. యల్. నరేంద్ర నిన్న రాయంత్రం ఇక్కడ ఏర్పాటైన విద్యార్థి రాజకీయ పాఠశాలను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

ప్రగతి పథంలో, శాస్త్రీయ దృష్టి ఈ సిద్ధాంతాన్ని తరచి ఈ పాఠశాల విద్యార్థులకు విప్లవ సిద్ధాంతములను బోధించాలని కోరింది. దానికి అనుగుణ విప్లవ కరములకు, యువ నాయకులను దిశానిర్దేశం చేయటానికి ఇంకా ఎదురుచూడకుండా ఈ పాఠశాల నిర్వహించటంలో ఉద్దేశ్యమని ఆర్థిక సిద్ధాంతవిషయం మార్క్సువాదపరిజ్ఞానం పెంపొందించటానికి విద్యార్థి కామిక ప్రజలు అన్ని విధాలా పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీని ఉపయోగించి నవ సమాజానికి దారులు వేయటానికి యువతరాన్ని ఉద్బోధిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నిలం రాజశేఖరరెడ్డి రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మల్లు స్వరాజ్యం గుంటూరు జిల్లా కార్యదర్శి శ్రీ మెహదీ నేపాలు ప్రసంగించారు.

రాజకీయ పాఠశాలను, రాష్ట్రంలోని నలుమూలలనుండి వందమంది విద్యార్థులు హాజరు అయ్యారు. ఇందులో విద్యార్థినులు అధిక సంఖ్యలో వుండటం ఒక విశేషం.

రాజకీయ పాఠశాలకు హాజరయినవారికి స్వాగతంచెబుతూ ప్రధాన వక్తి కె. యస్ ఇలా అన్నారు.

యువతరానికి ప్రత్యేకించి కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు అది అభివృద్ధి చెందాలని ఆశించేవారికి ఉద్దేశించబడిన తరగతులకు భారతదేశంలో ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీ అని రెండు కమ్యూనిస్టు పార్టీలు వున్నాయి వాస్తవంలోకూడ నిజమైనవి అని మార్క్సిస్టులు చెప్పుకుంటున్నారు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ, ఉమ్మడి పోరాటము అవసరమని కమ్యూనిస్టు పార్టీ చెబుతున్నది పాఠశాల నిర్వహణకు సహకారం చేస్తున్న శ్రీ నారాయణ పనాడ్‌ను అభినందించారు.

కమ్యూనిస్టుపార్టీ ఉద్యమాలను ముందుకు తీసుకోవలసిన అవసరమున్నది. అందుకు వివిధ ప్రజాతరగతులను ఈ పార్టీలో కల్పించవలసిన అవసరమున్నది. ఉభయ కమ్యూనిస్టుపార్టీల బేధాభిప్రాయాలు ఏమిటో తెలుసుకుంటే తప్ప ఐక్య కార్యాచరణ సాధ్యంకాదు రాష్ట్ర విద్యార్థులు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అధ్యయనంచేసి, సజీవ విప్లవ కార్యాచరణతో అన్వయించి కమ్యూనిస్టు పుష్కలమాన్ని ముందుకుతీసుకొని పోవటానికి తోడుపడేటట్లు ఈ పాఠశాలను నిర్వహించేందుకు రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేకించి పాఠశాల నిర్వహణకు సహకరించిన శ్రీ కె. యల్. ఆర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాము.

హైదరాబాద్ సిటీ కేడ్ యూనియన్ నాయకులు శ్రీ కె. యల్. నరేంద్ర తన ప్రారంభోపన్యాసంలో యిలా అన్నారు.

ఈనాటి విద్యార్థులో సజీవత్వాన్ని ప్రస్ఫుటం చైతన్యంచూస్తే స్వాతంత్ర్యోద్యమం నాటి పరిస్థితులు జ్ఞప్తికి వస్తున్నవి. ఆరోజుల్లో దేశము స్వాతంత్ర్యం సాధించిన తరువాత దాని స్వరూపం ఎలా వుండాలో చర్చలు జరిగేవి. తత్ఫలితంగానే దేశంలో సోషలిస్టు భావన ప్రాముఖ్యం పొందింది. వామపక్ష శక్తులు ఐక్యం కావాలని ఆనాడు నినాదాలు ఇవ్వబడ్డాయి. తర్వాత పార్వర్డ్ బ్లాక్, కమ్యూనిస్టుపార్టీ, రాడికల్ హ్యూమనిస్టు పార్టీలు ఏర్పడ్డాయి వారిందరూ ఒక ఆదర్శం కోసం పోరాడారు. ఈనాడు మరా అంతటి పోరాటాలవంటివి పున్నాయి అనుకు ఎంతోమంది విద్యార్థులు ఈ సమస్త విప్లవ ఆదర్శాల నాడును ప్రాణాలు అర్పించారు కార్మికులు, రైతులు వారితోపాటు విద్యార్థులు ఈ పోరాటాలలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలాంటి విద్యార్థి ఉద్యమాలు, పోరాటాలు తిరిగి ఇప్పుడు ప్రారంభం చేయవలసున్నాయి దీనికి ప్రభుత్వ ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న నిరుద్యోగానికితోడు రిటెంచ్‌మెంట్ ఎత్తివేయటం తక్కువ ప్రాశస్త్యం యాపురేఖలు ఇప్పటికీ అంధకారంలో ఉండటమూ, ఇవన్నీ ఎన్ని రకాలైన పీడిస్తున్న సంక్షోభాలకు నిదర్శనాలు. ఈ దుస్థితి నుండి దేశాన్ని తప్పించటానికి విద్యార్థులు సర్వదా కృషి చేయాలి.

మార్క్సిజమన్నది నూతన ప్రపంచ దృక్పథాన్ని అలవరిచేదిగా వుండాలి. విద్యార్థులు మూఢ నమ్మకాలకు, దుర్వ్యసనాలకులోనుకాక వస్తువుతో పెనవేసుకుపోయిన దాన్ని రూపుమాపే దానికి ప్రయత్నించాలి. చైతన్యవంతులై అభివృద్ధి నిరోధక భావాలను ఎదిరించి కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి కృషిచేయాలి. అందుకు ఈ పాఠశాలను సాధనంగా ఉపయోగించుకోవాలని ఆయన అనిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

తదుపరి శ్రీ యల్లమందారెడ్డి ప్రసంగిస్తూ స్వాతంత్ర్యోద్యమం నాటి నుండి విద్యార్థులు పుష్కలమైన గొప్పగా వుండేవి అన్నారు.

స్వాతంత్ర్యం తరువాత ఈ పోరాట పటిమ ఒక రకంగా వెనుకబడింది. పోతే గత సంవత్సరం విద్యార్థి ఉద్యమాలు తిరిగి పునరుజ్జీవం పొందినవి దీనికి కారణము కాంగ్రెస్ దుష్టవిధానాలే కావటంవల్ల అస్థిరతలోనున్న రిజర్వేషనులు ప్రాస్థానికత దీనివలితంగా భారతదేశంలోని ప్రతి ఉద్యోగి, విద్యార్థి, కార్మికుడు తన భవిష్యత్తు ఏమిటని ఆందోళన చెందుతున్నారు. అనేక ఉద్యమాలను దీనిని నిర్వహిస్తున్నారు.

ఉత్తర ప్రదేశ్ బిహార్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో ఇటీవల కాలంలో విద్యార్థులు నిర్వహించిన ఉద్యమాలే ఇందుకు తార్కాణం శాస్త్రీయ దృక్పథం అన్న అంశం వారిని దరిచేరి విద్యార్థులు పాఠశాలలను పెట్టుకోవటానికి విద్యార్థి పైస్థాయి నాయకులు ప్రయత్నించారు. అత్యధిక సంఖ్యలో చేరేందుకు యువకార్యకర్తలను సమకూర్చేందుకు ఈ పాఠశాల ఉపకరించగలదన్నారు.

### రాజశేఖరరెడ్డి ప్రసంగం

శ్రీ రాజశేఖరరెడ్డి తన ప్రసంగంలో యిలా అన్నారు:

ఇది మార్క్సిస్టు సిద్ధాంత రాజకీయ పాఠశాల. ఇందులో కేవలం విద్యార్థులేగాక సమాజంలోని విద్యావంతులు పాల్గొనవలసిన విద్యార్థి సమస్యలే కాక సమాజంలోని విద్యార్థి సమస్యలను కూడ లేవనెత్తవలసి వుంటుంది. ఇప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగుతున్నది. ఈ పార్టీ ఆధిపత్యం ఒక వ్యక్తిని ఒక దేశాన్ని ఎలాగో కాపాడుతూ వస్తుంది అనుకుంటున్నారు. ఆలాగే అనిపిస్తుంది. ఆలాగే ఒక దేశాన్ని ఎలాగో కాపాడుతూ వస్తుంది అనుకుంటున్నారు. వీటిని నిర్మూలించాలి. వీటిని ఏ శక్తులు ఏ పార్టీలు ఏ నాయకులు కాపాడుతున్నారు. ఈ సమస్య విద్యార్థులకు కారణం ఎవరు? ఈ సమాజం ఏ పార్టీలపై నడుస్తున్నది? అని తెలుసుకోగోరేవే మార్క్సిజం. సమాజం మొక్క దశనాన్ని తెలిపేది మార్క్సిజం 100 సంవత్సరాల క్రితం చాలా సజీవంగా నున్న ఈ సిద్ధాంతం రష్యన్ విప్లవంద్వారా వృద్ధిచెంది. తరువాత 100 కోట్ల మంది ప్రజలు మార్క్సిస్టు సిద్ధాంతాలను ఆచరణకు ప్రయత్నాలే జరిగాయనుకుంటున్నారు.

ఆలాగా అనిపిస్తుంది కాని మిగిలిన ఆహారం, నిరుద్యోగం తదితర సమస్యలను పరిష్కరించటానికి వీలైన కమ్యూనిస్టు పుష్కలాన్ని సర్వత్రా చెలరేగేలా చేయటం మీలాంటి విద్యార్థులకు రాజకీయ పాఠశాలల్లో శిక్షణ పొందిన విద్యార్థులు మీవంటి సిద్ధాంతాన్ని కలిగించగలరని అనిస్తున్నానన్నారు.

# నేపాల్‌లో జల విద్యుత్ కేంద్రానికి చైనా సహాయం

కాఠ్మండు, మే 25

కాఠ్మండుకు తూర్పునా సుమారు నేపాలు నదిపై జల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించటానికి వీలుగా నేపాల్ - చైనాలమధ్య ఈ రోజు ఒప్పందం కుదిరింది.

ఈ కేంద్రం నిర్మాణానికి 13 కోట్ల రూపాయల ఖర్చుతుంది నిర్మాణం పని అయిదేండ్లలో పూర్తవుతుంది.

చైనా నిర్మించిన కాఠ్మండూ లాసా రహదారివెంట ఈ కేంద్రం వుంటుంది. భారత సహాయంతో ఒకటి, రోమానియా సహాయంతో ఒకటి మరో రెండు జలవిద్యుత్ కేంద్రాలను నేపాల్ నిర్మించుకుంటున్నది

## నేపాల్‌కు చైనా రాష్ట్రార్థసహాయం

నేపాల్‌కు చైనా మిశ్రమరకం రూపాయి, తటస్థ రకం యంత్రాలు సప్లయి చేస్తుందని నేపాల్ వార్తా సంస్థ ఈరోజు ప్రకటించింది.

నేపాల్‌కు కొన్నిరకాల పరిశ్రమలు, సరుకులను మాత్రం చైనా ఎగుమతి చేస్తుంది

చైనా ఆర్థిక ప్రతినిధివర్గం ఒకటి నిన్న నేపాల్‌రాజును కలుసుకున్నది

# మెట్ల కళాశాల ఉద్యోగుల సమ్మె కటక్‌లో

కటక్, మే 25

స్థానిక యస్ సి వి వైద్య కళాశాల అంబులెన్సు పని చేస్తున్న వెయ్యిమంది ఉద్యోగులు నిన్న సమ్మె ప్రారంభించారు.

వైద్య విద్యార్థులు కొందరు తమ వారికి కొట్టారనీ. వారిపై అధికారులు తప్పు తీసుకోవాలనీ యీ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు

# మద్రాసు రేపు కార్మికుల డి. ఎ. పెంపుదల

మద్రాసు, మే 25

మద్రాసు లేబర్ కోర్టు తన కార్మికులకు డి. ఎ. ను పెంపుదల చేసింది.

ఇంతవరకు 42 రూపాయలు పొందుతున్న ఉద్యోగులకు ఇక మీదట రు. 65 లు వస్తుంది మిగిలిన అన్ని తరగతులకార్మికులకు డి. ఎ కూడ పెంచారు.

ఈ పెంపుదలవల్ల రోపు ట్రస్టుకు సాలీనా 7 లక్షలు అదనంగా ఖర్చుపుతుందని లేబరోర్టు ప్రతినిధి పి. టి. ఐ విలేకరితో చెప్పాడు.

## పశ్చిమాసియా పరిణామాలు

# చార్గా ప్రకటనకు మితవాద ప్రతిపక్షాల ఆగ్రహం

## సామ్రాజ్యవాదుల పత్తికి ప్రభుత్వం లొంగరాదని లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ మే 25

ఆరాబా ఈజిప్టులో భాగమని, విదేశాంగమంత్రి చాగ్లా ఈరోజు లోక్‌సభలో ప్రకటించినందుకు మితవాద ప్రతిపక్షపక్ష సభ్యులు ఆయనపై విషంగక్కారు.

విదేశాంగమంత్రి యువోత్సాహి అంటూ జనసంఘ సభ్యుడు శ్రీ యస్. యల్. సోంధీ అరిచాడు. భారత దేశం సూత్రప్రమాణం ఇలా మన్నిస్తున్నదని ఆయన అన్నాడు.

సోంధీ మాటలకు చాగా ఆశ్చర్యపడ్డారు తెలుగువారు జనసంఘ్ సభ్యుని ఛాంబరి దేశానికి అవమానకరమని అన్నాడు

చాగ్లా ప్రకటనను కమ్యూనిస్టు సభ్యులు బలపర్చారు.

భారతదేశం యుద్ధోన్మాదికాదని మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ అనంత్ నంబియార్ స్పష్టం చేయగా, ఇజ్రాయిల్ అమెరికా ఏజెంటని కమ్యూనిస్టు ఎంపి సభ్యుడు శ్రీ వాసుదేవన్ నాయర్ వర్ణించాడు

జనసంఘ సభ్యుడు సోంధీని "అమెరికా లాబీయిస్టు" కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ వర్ణించాడు.

హిరేన్‌ముఖర్జీ, అన్నమాటలకు జనసంఘ ఎంపి నాయకుడు వాజ్‌పాయ్ అభ్యంతరం తెలిపాడు. హిరేన్‌ముఖర్జీ రాసిన మాటలను సభా రికార్డుల నుండి తొలగించాలని వాజ్‌పాయ్ చేసిన విజ్ఞప్తిని స్పీకర్ ఖాతరు చేయలేదు.

"మన్మథుల్ని సోషియల్ లాబీయిస్టు" అంటే ఎలా వుంటుంది? అని వాజ్‌పాయ్ కమ్యూనిస్టు నాయకుని వంకచూచి అన్నాడు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అర్. కె సిన్హా మాట్లాడుతూ తటస్థ వైఖరిని ఎత్తిచూపి సమర్థించాడు భారత - చాన్ సంబంధాల సమయంలో తాను తటస్థతో వున్నానని భారతదేశాన్ని తటస్థ వైఖరిని సంపూర్ణంగా బలపర్చారని తెలిపాడు. అరబ్ రిపబ్లిక్ సభలో ఎక్ అనుకూల తీర్మానం ప్యాస్‌కాకుండా అడ్డుపడింది. ప్రెసిడెంట్ నాసర్ అన్న సంగతిని మితవాద ప్రతిపక్ష నాయకులు గుర్తించాలని కోరాడు.

పాకిస్తాన్ చైనాల యుద్ధోన్మాదం నడుస్తుండగా భారతదేశం యుద్ధోన్మాదిగా వుండాలని స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా అన్నాడు.

ఏ పద్ధతి తీసికున్నా భారత ప్రభుత్వం శాంతి ప్రయోజనాలదృష్ట్యానే తీసికుంటుందని చాగ్లా జవాబు చెప్పారు.

ఇజ్రాయిల్ సృష్టివల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్తత నిర్వహించడం చాగా మాటలను వాజ్‌పాయ్ ఖండించారు. నిజమా ఉద్రిక్తత వల్ల ఉద్రిక్తత పెరిగిందని వాజ్‌పాయ్ అన్నారు

కమ్యూనిస్టు ఉపనాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ మాట్లాడుతూ. అమెరికా ఎత్తుకు వత్తాసుతో ఇజ్రాయిల్ కవ్వింపు చర్యలే పశ్చిమాసియాలో శాంతి విఘాతానికి కారణమని స్పష్టంచేశారు. పశ్చిమ దేశాల పత్తికి భారత ప్రభుత్వం లొంగరాదని కోరారు. భారత దేశం పత్తికి లొంగే ప్రశక్తి లేదని చాగ్లా అన్నారు.

చాగ్లా పక్షపాత ఏక పక్షంగా వుందని సుఖలిమాను అన్నారు.

# మరో నలుగురి శాసన సభ్యుల రాజీనామా

## గుజరాత్ శాసన సభకు

అహమదాబాద్, మే 26

గుజరాత్ శాసన సభలోని కాంగ్రెస్ సభ్యులు నలుగురు, పార్లమెంటు సభ్యులు శ్రీ ప్రసన్నవదన్ మోహనాలాల్ తమ సభ్యత్వాలకు నిన్నటి రోజున రాజీనామాలు సమర్పించారు. ఉపసభాపతి స్పీకర్లకు పంపుమని తమ రాజీనామా పత్రాలను నారాయణ్ భాయ్ దేశాయ్ ఎన్నికైన స్పీకర్ ఖాతరు చేయలేదు.

"మమ్మల్ని సోషియల్ లాబీయిస్టు" అంటే ఎలా వూరుకుంటారు అని వాజ్‌పాయ్ కమ్యూనిస్టు నాయకుని వంకచూచి అన్నాడు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అర్. కె సిన్హా మాట్లాడుతూ తటస్థ వైఖరిని ఎత్తిచూపి సమర్థించాడు భారత - చాన్ సంబంధాల సమయంలో తాను తటస్థతో వున్నానని భారతదేశాన్ని తటస్థ వైఖరిని సంపూర్ణంగా బలపర్చారని తెలిపాడు. అరబ్ రిపబ్లిక్ సభలో ఎక్ అనుకూల తీర్మానం ప్యాస్‌కాకుండా అడ్డుపడింది. ప్రెసిడెంట్ నాసర్ అన్న సంగతిని మితవాద ప్రతిపక్ష నాయకులు గుర్తించాలని కోరాడు.

పాకిస్తాన్ చైనాల యుద్ధోన్మాదం నడుస్తుండగా భారతదేశం యుద్ధోన్మాదిగా వుండాలని స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా అన్నాడు.

ఏ పద్ధతి తీసికున్నా భారత ప్రభుత్వం శాంతి ప్రయోజనాలదృష్ట్యానే తీసికుంటుందని చాగ్లా జవాబు చెప్పారు.

ఇజ్రాయిల్ సృష్టివల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్తత పెరిగిందని వాజ్‌పాయ్ అన్నారు.

# పాత్రికేయులపై రెడ్‌గార్డుల అత్యాచారాలు

## వార్తా సేకరణకు అడ్డంకులు

పెకింగ్, మే 26

పెకింగ్‌లో గోడలమీద అంటించిన పోస్టర్లను తమకుకావలసిన పత్రికలకోసం వాటిలోని సమాచారాన్ని వ్రాసుకుంటున్న కారణంతో విదేశీ పాత్రికేయులపై రెడ్‌గార్డులు దౌర్జన్యాలకు దిగారు. వారి నోటు పుస్తకాలను లాక్కున్నారు.

ఒక జూన్ యూరపీయ వార్తాసంస్థకు చెందిన ఒక విలేకరిని రెడ్‌గార్డులు ఒక గంట సేపు నిర్బంధించి నానాయాతనలు పెట్టారు. అతను రాసుకున్నవి అంటూ కొన్ని పేజీలు. అతని నోట్సును లాక్కువెళ్ళిపోయారు

సాంస్కృతిక విప్లవ సాధ్య కమిటీ సభ్యులు దేనికి ఒక పొత్తి కాగితాలు కావాలనుకుంటే అవి అధ్యక్షులవారి నియమించబడినట్లు తెలియజేసే మరో నోటు వార్తా పత్రికలు తమ పుస్తకాలు మరో యిరువై విలేకరులు ఎలాగా (వీరు జూన్ యూరపీయులు వారే) రెడ్‌గార్డులు యిలా విధంగా దాడి చేశారు

## భారత దౌత్య ఉద్యోగికి హెచ్చరిక

రెడ్‌గార్డు పత్రికల ప్రచురణలు కొంటున్న ఒక భారతీయ దౌత్య ఉద్యోగిని పెకింగ్ పోలీసు అధికారులు పిలిపించుకొని యికపైన అలా ఎత్తికలు కొనకనే హామీపత్రం

# యిజ్రాయిల్ నౌకలు అకాబాలో ప్రవేశిస్తే ప్రతీకారం తప్పదు

## ఈజిప్టు విదేశాంగమంత్రి తీవ్ర హెచ్చరిక: మాస్కోకు సైనిక ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ మే 25

ఇజ్రాయిల్ నౌకలు గనుక ఈజిప్టుతీర జలాలలోకి ప్రవేశించితే, తన సార్వభౌమాధికార రక్షణకు అనుగుణమైన చర్యలకు ఈజిప్టు సైనిక బలగాలు ఉపక్రమిస్తాయని విదేశాంగ మంత్రి మహ్మద్ రియాజ్ ఈరోజు కైరో రేడియోద్వారా ప్రసంగిస్తూ హెచ్చరించారు

అకాబా జలసంధి ప్రదేశంలో అమెరికా, బ్రిటన్‌ల సహాయాన్ని కోరబోయిన్నట్టు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి లండన్‌లో ప్రకటించారు.

సోవియట్ నాయకులతో ఎత్తిమనీయా పరిస్థితిని గురించి చర్చించడానికి ఈజిప్టు రక్షణ మంత్రి నాయకత్వాన ఉన్నతాధికార ప్రతినిధివర్గం మాస్కోకు వెళ్ళినట్టు తెలుస్తోంది. రక్షణ, విదేశాంగ శాఖల ఉన్నతాధికారులు ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

ఇజ్రాయిల్‌కు యుద్ధావసర సామాగ్రిని తీసుకొని, ఏ దేశ నౌకలయినా ఈజిప్టు తీర జలాలగుండా పయనించడానికి మళ్ళీ నిషేధాన్ని అమ్మిత పర్యాగా భావిస్తామని ఈజిప్టు విదేశాంగమంత్రి హెచ్చరించారు.

### ఉథాంట్‌కు నాజర్ హామీ

అరబ్బుల ఖచ్చిత, హక్కులు, సార్వభౌమాధికారానికి గ్యారంటీపుంటే, ఎత్తిమనీయాలో ఉద్రిక్తతను సడలించ కృషిలో ఐ. రా. స.తో ఈజిప్టు సంపూర్తిగా సహకరించుతుందని, ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు నాజర్ హామీ యిచ్చారని, సి. టి. ఐ. కైరో విలేకరి తెలుపుతున్నారు.

అకాబా తమ దేశంలో అంతర్భాగమనే ఈజిప్టు వైఖరిని ఉథాంట్ ఎదుట నాజర్ పునరుద్ఘాటిస్తూ, ఈ విషయ పై ఏ దేశానికయినా అనుమానముంటే, ఆ దేశాలతో సంప్రతింపులు జరపడానికి కైరో ప్రభుత్వం సంసిద్ధంగా వుందని నాజర్ అన్నారు.

గాజాసుండి, ఐ. రా. స. బలగాలను ఉపసంహరించడంతో ఐ. రా. స ప్రధాన కార్యదర్శి నిర్వహించిన పాత్రను నాజర్ ప్రశంసించారు.

కైరాలో ఉథాంట్‌కు లభించిన ఆదరణ నాజర్ పరామర్శ ప్రధాన కార్యదర్శికి యిచ్చిన హామీ, ఉథాంట్‌కు వ్యక్తిగతంగా మన విజయమని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇజ్రాయిల్ ఈజిప్టు వివాదంలో ఎత్తిమ దేశాలు తోడ్పాటు చేయకోగలమంటూ చేస్తున్న ప్రకటనలు కేవలం బెదరింపులని, నాజర్ వర్ణించారు.

ఉథాంట్ ఇజ్రాయిల్‌కుహామీ పెళ్ళితే వెళ్ళవచ్చునని కైరో పరిశీలకులు భావిస్తున్నారు.

### సమతూకం సిద్ధాంతానికి ఈజిప్టు వ్యతిరేకత

1956 మాయిక్ సంక్షోభానంతరం ఎత్తిమ రాజ్యాలు తయారు చేసిన సమతూకం సిద్ధాంతానికి అంగీకరించడానికి ఈజిప్టు దృఢంగా అభిప్రాయపడుతున్నది.

ఎత్తిమనీయాలో శాంతి రక్షణ అనేది అగ్రరాజ్యాల మధ్యా . యిద్దాలమీద ఆధారపడలేదని, యథార్థ పరిస్థితిని గుర్తించాలని నాజర్ అన్నారు.

### ఈ సంవత్సరం బ్రిటిష్ విదేశాంగ మంత్రి తమాషణ

ఆలా సుండగా గాజాసుండి ఐ.రా.స బలగాలను ఉపసంహరించినందుకు ఐ.రా.స ప్రధాన కార్యదర్శిని పొగుడుతూ తాను చేసిన ప్రకటనకు క్షమాపణ చెప్పుకుంటూ బ్రిటిష్ విదేశాంగమంత్రి ఉథాంట్ కు సందేశం పంపినట్లు తెలుస్తోంది.

అకాబాద్వారా ఇజ్రాయిల్ నౌకల ప్రయాణంపై ఆంక్ష విధించడం ఐ.రా.స ప్రణాళికకు విరుద్ధమనీ తాను జి.ఎ.ఎ ఉథాంట్‌కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

న్యూయార్క్‌నుండి చేరుకుంటు ఐరాస శాంతి దళాలను సమర్థిస్తున్న దేశాల రాయబారులను ఉథాంట్ కలుసుకున్నారు.

### జాన్సన్ తెనెకా పయనం

ఎత్తిమనీయా సంక్షోభం పట్ల తెనెకా ప్రధాని లియోన్‌తో చర్చలపై అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఆస్టిన్ వెళ్ళారని నేడు వాషింగ్టన్ అధికార ప్రకటనలో తెలుపబడింది.

ఎత్తిమనీయా సంక్షోభ పరిష్కారానికి నాలు అగ్రరాజ్యాల సభ జరగాలన్న ఫ్రాన్స్ ప్రతిపాదన గురించి తెనెకాతో సంప్రదింపులు జరపడానికి జాన్సన్ ఈ ప్రయాణం పెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఫ్రాన్స్ ఎత్తిమనీకి అమెరికా నిన్న తన సమాధానం తెల్పింది.

డెన్మార్క్‌తో కలిసి నిధిదానంయిం అత్యవసరం సమావేశం పిలిచి, తెనెకా నిన్న అభిప్రాయానికి గురయ్యింది.

### ఈజిప్టు నుంచి అమెరికన్ల తరలింపు

ఈజిప్టు, ఇజ్రాయిల్‌లలోని అమెరికా అధికార్లు కుటుంబాలను స్వదేశానికి 48 గంటలలోగా తరలించనడానికి, వాషింగ్టన్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈజిప్టులో సుమారు 1000 మంది అమెరికన్ పౌరులు వున్నారు.

### సిరియా ప్రజా సైన్యానికి ఆయుధాల పంపిణీ

[illegible]

# అంధ్రలో పలుచోట్ల అగ్నిప్రమాదాలు

## విజయవాడలో

విజయవాడ, మే 25

గాంధీ పర్వతం పయనంలో నేటి సాయంత్రం పెద్ద అగ్ని ప్రమాదం సంభవించి 13 ఇళ్ళు దగ్ధమయ్యాయి. దాదాపు 30 పశువులు సజీవదహనమయ్యాయి. విజయవాడ తాలూకా తహసీల్దారు శ్రీ కె వెంకటేశ్వరరావు అగ్ని ప్రమాద స్థలాన్ని సందర్శించి, అగ్నిబాధితులకు తగు సాయం అందించారు.

## పియర్సన్ జాన్సన్ చర్చలు

ఎత్తిమనీయా పరిస్థితి పై జాన్సన్-పియర్సన్‌ల చర్చలు అమెరికాలో పూర్తి అయినాయి. చర్చల సారాంశం గురించి ఉభయ దేశాల నాయకులు ఏమీ చెప్పలేదు.

కెనడా ప్రధానితో జరిగిన చర్చలు ఉపయోగకరంగా జరిగినట్టు మాత్రం జాన్సన్ పత్రికా కార్యాలయంలో విలేకరి వారితో అన్నారు.

జాన్సన్ - పియర్సన్‌ల మధ్య సుమారు 2 గంటలపైగా చర్చలు జరిగాయి.

